# నమస్తే తెలంగాణ

మన రాష్ట్రం మన పత్రిక

NAMASTE TELANGANA

మంగళవారం TUESDAY 22.10.2024 | హైదరాబాద్ HYDERABAD | పేజీలు: 12+4 Pages: 12+4 | సంపుటి (Volume): 14 ‖ సంచిక (Issue): 137 ‖ వెల (Price) రూ.6.50

షష్ఠి

మంగళవారం, సూర్యోదయం: 6-11, సూర్యాస్తమయం: 5-50. శ్రీ క్రోధి నామ సంవత్సరం దక్షిణాయనం శరత్ రుతువు ఆశ్వయుజ మాసం కృష్ణ పక్షం తిథి: షష్ఠి రాత్రి 1-29 వరకు. నక్షత్రం: ఆరుద్ర తెల్లవారుజామున 5-39 వరకు. వర్జ్యం: పగలు 2-11 నుంచి పగలు 3-46 వరకు. రాహుకాలం: పగలు 2-54 నుంచి సాయంత్రం 4-21 వరకు. దుర్ముహూర్తం: ఉదయం 8-31 నుంచి ఉదయం 9-17 వరకు, పునర్ దుర్ముహూర్తం: రాత్రి 10-46 నుంచి రాత్రి 11-35 వరకు. అమృతకాలం: రాత్రి 7-43 నుంచి రాత్రి 9-18 వరకు.

PUBLISHED FROM HYDERABAD • KARIMNAGAR • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline


**80 వేల** 2024

**పైకి పుత్తడి**

తులంపై రూ.750 పెరిగిన ధర

రూ.5 వేలు అధికమైన కిలో వెండి

28,600 2014

› 8

నిపుణ

పోటీ పరీక్షలు, అకడమిక్‌కు సంబంధించిన మెటీరియల్ నేటి 'నిపుణ' ఈ పేపర్‌లో..

# కొనలేని కేంద్రాలు

## రాష్ట్రంలో తెరుచుకోని ధాన్యం కొనుగోలు కేంద్రాలు



**ఎన్నాళ్లీ కన్నీళ్లు! ఏరీ కొనేవాళ్లు?** సోమవారం కురిసిన భారీ వర్షాలకు పలు జిల్లాల్లో వడ్లరాసులు నీటిపాలయ్యాయి. ప్రభుత్వం కేంద్రాలను ఏర్పాటు చేసినా, కొనుగోళ్లు చేపట్టకపోవడంతో ఆరబోసిన ధాన్యం తడిసిముద్దయ్యింది. కామారెడ్డి జిల్లా నాగిరెడ్డిపేట, లింగంపేట మండలాల్లో, సిద్దిపేట మార్కెట్లో రైతులు కన్నీరుమున్నీరయ్యారు. పలు జిల్లాల్లో చేతికందిన పంట వర్షార్పణం కావడంతో అన్నదాతలు ఆందోళన వ్యక్తంచేస్తున్నారు.

మద్దతు ధర దక్కకపాయె.. మళ్లీ మిల్లర్లే దిక్కాయె!

- కొన్నిచోట్ల ప్రారంభించినా మొదలుకాని ధాన్యం కాంటాలు
- పట్టించుకోని అధికారులు.. దయనీయంగా రైతుల పరిస్థితి
- వాన హెచ్చరికలతో దడ.. పలుచోట్ల తడిసిన వడ్ల రాసులు
- ఇదే అదునుగా అడ్డగోలు ధరకు కొనుగోలు చేస్తున్న మిల్లర్లు
- మద్దతు లేకపోయినా.. నష్టమైనా అమ్ముకుంటున్న రైతులు

హైదరాబాద్, అక్టోబర్ 21(నమస్తే తెలంగాణ): ధాన్యం రైతుల పరిస్థితి దయనీయంగా మారింది. ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటులో ప్రభుత్వ నిర్లక్ష్యం రైతులను నిండా ముంచుతున్నది. కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడంతో ఆరుగాలం కష్టించి పండించిన పంటను ఎక్కడ అమ్ముకోవాలో తెలియక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఓవైపు ముంచుకొస్తున్న వర్షాలు, మరోవైపు కొనుగోలు కేంద్రాలు లేకపోవడం, ఇంకోవైపు మిల్లర్ల దోపిడీతో రైతులు గడ్డు పరిస్థితులను ఎదుర్కొంటున్నారు. రైతులు అష్టకష్టాలు పడుతుంటే ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్టుగా ఉందనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

**కొనుగోలు కేంద్రాల జాడేది?**

ఈసారి అక్టోబర్ 1 నుంచే ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయబోతున్నట్టు ప్రభుత్వం ఎంతో ఆర్భాటంగా ప్రకటించినా.. అవన్నీ ప్రకటనలకే పరిమితమయ్యాయి. ఓ వైపు ధాన్యం కోతలు జోరందుకున్నా.. సివిల్ సప్లై మాత్రం కొనుగోలు కేంద్రాల ఏర్పాటులో విఫలమైందనే విమర్శలు ఉన్నాయి. రాష్ట్రవ్యాప్తంగా 7 వేలకుపైగా › 5వ పేజీలో



## భరోసా ఇవ్వాల్సిందే

- రెండో రోజు కొనసాగిన రైతు ఆందోళనలు
- బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ధర్నా, రాస్తారోకోలు › 5
- వనపర్తి జిల్లాలో రేవంత్ దిష్టిబొమ్మ దహనం
- ఆదిలాబాద్ కలెక్టరేట్‌ను ముట్టడించిన గిరిజనులు
- ఆందోళనలు అడ్డుకున్న పోలీసులు.. ఉద్రిక్తత



# ఓర్నీ ఇది పిల్లకాలువే!

- ఇది చూడటానికే ఇంత దూరం వచ్చినమా?
- మూసీ నదికీ దీనికీ పోలిక ఎక్కడున్నది?
- ఈమాత్రం సుందరీకరణ మనకవసరమా?
- సియోల్‌లో చుంగ్‌గై చున్ వాగును చూశాక రాష్ట్ర బృందంలోని సభ్యుల గుసగుసలు
- కోట్లు ఖర్చు పెట్టి వెళ్లడం దండగ అని ముందే హెచ్చరించిన 'నమస్తే తెలంగాణ'
- రేవంత్ ప్రభుత్వ తీరుపై నెటిజన్ల విమర్శలు

(స్పెషల్ టాస్క్ బ్యూరో)

హైదరాబాద్, అక్టోబర్ 21 (నమస్తే తెలంగాణ): అనుకున్నదే అయ్యింది. మూసీ నదికి, దక్షిణ కొరియా రాజధాని సియోల్‌లో ప్రవహిస్తున్న చుంగ్ గై చున్ వాగుకు అసలు పోలికే లేదని, ఆ ప్రాజెక్టు ప్లానింగ్, మూసీ ప్రాజెక్టుకు ఏ మాత్రం సరిపోలదని 'నమస్తే తెలంగాణ' దినపత్రిక ఆదివారం డాక్యుమెంట్లు, ఫొటోలతో ప్రత్యేక కథనంలో వివరించింది. అయినప్పటికీ, ఇదేమీ పట్టించుకోకుండా కాంగ్రెస్ ప్రభుత్వం రూ. కోట్లు ఖర్చు పెట్టి 20 మందితో కూడిన ఓ బృందాన్ని సియోల్ పర్యటనకు పంపించింది. తీరా.. చుంగ్ గై చున్ వాగును చూసిన బృంద సభ్యులు ఒకింత షాక్‌కు గురైనట్టు ఇంటర్నెట్‌లో వైరల్ › 6వ పేజీలో

**కండ్ల ముందున్నది కాదని.. కొరియా దాక!**

- హైదరాబాద్‌లోనే చెత్త నుంచి కరెంటు ఉత్పత్తి చేసే ప్లాంట్లు
- ఒక్కో ప్లాంట్‌లో రోజూ 1500 టన్నుల వ్యర్థాల ప్రాసెసింగ్ › 6
- సియోల్‌లో 1000 టన్నుల ప్లాంట్‌ను చూసి బృందం ఆశ్చర్యం

> విద్యుత్తు చార్జీల పెంపు రాష్ట్ర ప్రగతికి గొడ్డలిపెట్టులా మారుతుంది. ఇప్పటికే ప్రభుత్వ అసంబద్ధ నిర్ణయాలతో పారిశ్రామిక ప్రగతి మందగించింది. అనేక రంగాలు సంక్షోభంలో కొట్టుమిట్టాడుతున్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో విద్యుత్తు చార్జీల పెంపు సమంజసం కాదు. సూక్ష్మ, చిన్న, మధ్య తరహా, పెద్ద పరిశ్రమలను ఒకే క్యాటగిరీ కింద చేర్చడం ప్రభుత్వ అవగాహనా రాహిత్యానికి నిదర్శనం -కేటీఆర్



విద్యుత్తు చార్జీల పెంపుపై ఈఆర్సీ చైర్మన్ శ్రీరంగారావును కలిసి వినతిపత్రం అందిస్తున్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి, ఎమ్మెల్యేలు కౌశిక్‌రెడ్డి, కాలేరు వెంకటేశ్, కోవలక్ష్మి, మాగంటి గోపీనాథ్ , సంజయ్, బీఆర్ఎస్ నేత బాల్క సుమన్

# ప్రజలపై 18 వేల కోట్ల భారం

- విద్యుత్తు చార్జీలు పెంచితే అన్నివర్గాలకు అన్యాయం
- వినియోగదారులపై చార్జీల భారాన్ని అడ్డుకోండి
- ప్రభుత్వ పెంపు ప్రతిపాదనలను తిరస్కరించండి
- విద్యుత్తు నియంత్రణ మండలికి బీఆర్ఎస్ విజ్ఞప్తి
- గృహ వినియోగదారులపై ఐదు రెట్లు భారమా?
- కరెంటు చార్జీలతో రాష్ట్ర పురోగతికి గొడ్డలి పెట్టు
- కాంగ్రెస్ అనాలోచిత చర్యలతో పరిశ్రమలు వాపస్
- పదేండ్లలో పైసా పెంచని కేసీఆర్ సర్కారు: కేటీఆర్

హైదరాబాద్, అక్టోబర్ 21 (నమస్తే తెలంగాణ): విద్యుత్తు చార్జీలు పెంచేందుకు ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలను అడ్డుకోవాలని రాష్ట్ర విద్యుత్తు నియంత్రణ మండలికి బీఆర్ఎస్ విజ్ఞప్తి చేసింది. రాష్ట్ర ప్రజలపై వివిధ రూపాల్లో రూ. 18,500 కోట్ల భారాన్ని మోపేందుకు ప్రభుత్వం రంగం సిద్ధం చేసిందని, దాదాపు 9 ప్రతిపాదనలను విద్యుత్తు నియంత్రణ మండలికి సమర్పించిందని, వాటిని తిరస్కరించాలని కోరింది. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, రాష్ట్ర విద్యుత్తు శాఖ మాజీ మంత్రి, ఎమ్మెల్యే జగదీశ్‌రెడ్డి, ఎమ్మెల్యేలు కోవ లక్ష్మి, కాలేరు వెంకటేశ్, మాగంటి గోపీనాథ్, డాక్టర్ సంజయ్, పాడి కౌశిక్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు బాల్క సుమన్, గాదరి కిశోర్, కార్పొరేషన్ మాజీ చైర్మన్లు గెల్లు శ్రీనివాస్ యాదవ్, వాసుదేవరెడ్డి, బీసీ కమిషన్ మాజీ సభ్యుడు కిశోర్‌గౌడ్, పార్టీ నేతలు పుట్టా విష్ణువర్ధన్‌రెడ్డి, నర్సింహారెడ్డి తదితరులు కలిసి విద్యుత్తు నియంత్రణ మండలికి సోమవారం వినతిపత్రం సమర్పించారు. మండలి ఎదుట తమ వాదనలు వినిపించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ విద్యుత్తు చార్జీలు పెంచేందుకు ప్రభుత్వం 9 ప్రతిపాదనలు విద్యుత్తు నియంత్రణ మండలికి › 2వ పేజీలో



## త్వరలో కరెంట్ షాక్!

- మోత మోగనున్న విద్యుత్తు చార్జీలు
- నవంబర్ నుంచి పెంచేందుకు కసరత్తు
- టారిఫ్‌పై ఈఆర్సీ బహిరంగ విచారణ
- 23న హైదరాబాద్, 24న నిజామాబాద్, 25న సిరిసిల్లలో సభలు › 2

## ప్రతిపక్ష నేతల కాలేజీలనే సీట్లు పెంచలేదా?

న్యాయస్థానం ఆదేశాలను ఎందుకు అమలు చేయలేదు?

- ప్రభుత్వానిది కోర్టు ధిక్కరణే
- ఇంజినీరింగ్ సీట్లలో సర్కార్ తీరుపై హైకోర్టు ఆగ్రహం › 6
- రాష్ట్ర ప్రభుత్వ అధికారులకు ధిక్కరణ నోటీసులు జారీ

## బాలసదనంలో లైంగిక వేధింపులు

- మైనర్‌పై అటెండర్ అఘాయిత్యం
- పోక్సో కేసు పెట్టిన పోలీసులు › 8


NECC NATIONAL EGG CO-ORDINATION COMMITTEE | Vencobb CHICKEN | Suggested Today's Eggs & Broiler Chicken Hyderabad Zone Rates

| 12 Eggs Retail Rate | Ex Farm Live Bird kg | Dressed with Skin kg |
| --- | --- | --- |
| ₹ 72 | 125 | 213 |
| | Retail Live Bird kg | Skin Less kg |
| | 147 | 243 |

Conditions Apply.

Issued in the interest of consumers




నల్లగొండ జిల్లా రామన్నపేటలో అదానీ గ్రూప్ ఏర్పాటు చేయనున్న సిమెంట్ పరిశ్రమకు వ్యతిరేకంగా ప్రతిపాదిత స్థలంలో సోమవారం రైతులతో కలిసి ధర్నా చేస్తున్న మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య, బీఆర్ఎస్ నేతలు

# డ్రైపోర్ట్ ముసుగులో దగా

- రామన్నపేట రైతుల నుంచి భూములు సేకరించిన అదానీ గ్రూప్
- లాజిస్టిక్స్ పార్కునూ ఏర్పాటు చేస్తామంటూ మాయమాటలు
- బిడ్డలకు ఉపాధి లభిస్తుందన్న ఆశతో భూములిచ్చిన రైతులు
- డ్రైపోర్ట్ పక్కనబెట్టి అంబుజా సిమెంట్ ఫ్యాక్టరీకి సిద్ధమైన సంస్థ
- వేడుక చూస్తూ అదానీకి వంతపాడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం
- ఫ్యాక్టరీకి ధర్మారెడ్డిపల్లి కాలువ ద్వారా నీళ్లిచ్చేందుకు సన్నాహాలు
- జనావాసాల్లో సిమెంట్ ఫ్యాక్టరీ ఏర్పాటుతో ప్రాణాంతక రోగాలు
- గర్భస్రావం, క్యాన్సర్, ఊపిరితిత్తుల వ్యాధులు వచ్చే ప్రమాదం

తెలంగాణ సాయుధ పోరాటానికి పురిటి గడ్డగా పిలిచే యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట గ్రామం.. కొన్ని రోజులుగా కంటిమీద కునుకులేకుండా గడుపుతున్నది. ఆ మాటకొస్తే, ఆ ఒక్క గ్రామంలోని వారేకాదు పరిసర ప్రాంతాల్లోని 20కి పైగా గ్రామాల ప్రజలందరిదీ ఇదే పరిస్థితి. అదానీకి చెందిన అంబుజా సిమెంట్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేయాలన్న నిర్ణయమే వారి ఆందోళనకు ప్రధాన కారణం. ప్రభుత్వం - కార్పొరేట్ శక్తులు చేతులు కలిపి ప్రజలను, పర్యావరణాన్ని వంచిస్తున్న తీరుపై మరో పోరాటానికి రామన్నపేట సిద్ధమవుతున్నది › 6

## కుప్పకూలిన 'రియల్' కలలు



› 3

- ఆగిన అమ్మకాలు.. నిలిచిన కొనుగోళ్లు
- రాష్ట్రంలో స్తంభించిన నిర్మాణ రంగం
- హైదరాబాద్‌లో ఆగిన పెద్ద ప్రాజెక్టులు
- వెంటాడుతున్న హైడ్రా భయాలు
- ముందుకురాని కొనుగోలుదారులు

# ఆదాయం పెరగలే.. జీఎస్టీ ఎదగలే!

- సెప్టెంబర్‌లో నామమాత్రంగా పెరిగిన వసూళ్లు
- నిరుటితో పోల్చితే 0.78 శాతమే పెరుగుదల
- గత ఆరు నెలల్లో మరో అత్యల్ప వృద్ధి రికార్డు
- 2022తో పోల్చితే నిరుడు 33% వృద్ధి నమోదు



హైదరాబాద్, అక్టోబర్ 21 (నమస్తే తెలంగాణ): రాష్ట్ర ప్రభుత్వ అసంబద్ధ విధానాలతో ఆదాయ వృద్ధి నేల చూపులు చూస్తున్నది. పది నెలలుగా ప్రధాన రంగాలన్నింటిలో స్తబ్ధత నెలకొనడంతో.. ఖజానాకు రాబడి సైతం తగ్గుముఖం పట్టింది. ఇందుకు జీఎస్టీ వసూళ్ల లెక్కలే నిదర్శనం. ముఖ్యంగా నిరుటితో పోల్చితే ఈ ఆర్థిక సంవత్సరం మొదటి ఆరు నెలల్లో ఆదాయ వృద్ధిలో తగ్గుదల నమోదైంది. సెప్టెంబర్‌లో అయితే ఆదాయ వృద్ధి దాదాపు శూన్యం. జీఎస్టీ వసూళ్లలో సైతం ఎదుగుదల నమోదు కాలేదు. 2023 సెప్టెంబర్‌లో జీఎస్టీ వసూళ్లలో 33 శాతం వృద్ధి నమోదు కాగా.. ఈ సెప్టెంబర్‌లో కేవలం 0.78 శాతం మాత్రమే వృద్ధి నమోదైంది. 2022 సెప్టెంబర్‌లో రూ.3,915 కోట్ల ఆదాయం రాగా.. గత సంవత్సరం వసూళ్లు రూ.5,226 కోట్లకు › 6వ పేజీలో

## హైడ్రా.. పరిహారం ఇస్తవా?

- అనుమతులుంటే కూల్చబోమంటూ సీఎం, హైడ్రా ప్రకటనలు
- ఈర్ల చెరువు హుడా లేఅవుట్‌లో కూల్చిన వాటి సంగతేంది?
- నష్టపరిహారం కోరుతున్న ఇండ్ల బాధితులు › 6



ఆలస్యమైందని ఎగ్జామ్ సెంటర్‌లోకి అనుమతించకపోవడంతో రోదిస్తున్న గ్రూప్-1 అభ్యర్థిని

# ఫలితాల్లోపే విచారణ ముగించాలి

- గ్రూప్-1పై హైకోర్టుకు సుప్రీం సూచన.. పరీక్ష వాయిదాకు నిరాకరణ
- రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభమైన మెయిన్స్ పరీక్షలు

హైదరాబాద్, అక్టోబర్ 21 (నమస్తే తెలంగాణ): గ్రూప్-1 పరీక్షలను వాయిదా వేయాలని కోరుతూ దాఖలైన పిటిషన్లపై ఉత్తర్వుల జారీకి సుప్రీంకోర్టు నిరాకరించింది. ప్రస్తుత పరిస్థితుల్లో ఈ పిటిషన్‌పై జోక్యం చేసుకోలేమని తేల్చిచెప్పింది. అయితే గ్రూప్-1 ఫలితాలు వెలువడకముందే తమ వద్దనున్న పిటిషన్లపై విచారణను పూర్తి చేసి తగిన తీర్పును వెలువరించాలని తెలంగాణ హైకోర్టుకు సూచించింది. టీజీపీఎస్సీ నిర్వహిస్తున్న గ్రూప్-1 పరీక్షను వాయిదా/రీషెడ్యూల్ చేయాలని కోరుతూ దాఖలైన పిటిషన్లపై సోమవారం ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్ నేతృత్వంలోని జస్టిస్ జేబీ పార్థీవాలా, జస్టిస్ మనోజ్‌మిశ్రాతో కూడిన త్రిసభ్య ధర్మాసనం విచారణ జరిపింది. తొలుత ధర్మాసనం స్పందిస్తూ.. 'ఇప్పటికే అభ్యర్థులు ఎగ్జామ్ సెంటర్‌లో ఉన్నప్పుడు స్టే ఎలా ఇస్తాం. ఇది గందరగోళానికి › 2వ పేజీలో

**గ్రూప్-1 కేసు తేలేదాకా న్యాయపోరాటం: బీఆర్ఎస్** › 2